
అది ఒక పెద్ద హాలు. వైట్ మార్బుల్ స్టోన్ ఫ్లోరింగ్ మెరిసిపోతూంది. ఎర్రని ముఖమల్ సోఫాలు. మధ్యలో బ్రౌన్ కలర్ గ్లాస్ టీపాయ్. చుట్టూ నాలుగు వైపులా శిల్పాలు, బొమ్మలు. పూల తొట్టెలు. గది నిండా సువాసనలు వెదజల్లే పెర్‌ఫ్యూమ్. ఒక మూలగా ఇరవై నాలుగు అంగుళాల కలర్ టి.వి.



ఒక ముఖమల్ సోఫాలో కూర్చుని వుంది ఆ ఇంటి యజమాని. ఆమెకు ఒక్కడే కొడుకు. మరి సంతానం కలుగలేదు. బహుళ ఆస్తి అంతా చిందర వందర అయి పోతుందనే దూరదృష్టితో భగవంతుడే అలా చేసి వుండాలి మరి.

అంతకు ముందు రాజు, తాను ఆ ఊళ్ళో ఒక సేవా సమితిలో దిక్కులేని స్త్రీలకు కుట్టుమిషన్లు, ఆర్థిక సహాయం చేసిన కార్యక్రమం సిటీ కేబుల్లో చూపిస్తున్నారు. ఇదంతా తాను చేసేది పేరు కోసం, ప్రచారం కోసం కాదనీ, తనను పొగడవద్దనీ ఆమె చెప్తుంది కాని. ఇవన్నీ హృదయంపైన మాటలే. ఎవరైనా ఆమెను పొగడకపోతే ఆమెకు చాలా కోపం వచ్చేస్తుంది. ఎప్పుడూ ఆమె చేసే కార్యక్రమాలు అనాథ శరణాలయాలకు వెళ్ళడం, స్త్రీలను వాళ్ళ కాళ్ళమీద వాళ్ళను నిలబడేలా చేయడం, విధవా కేంద్రాల్లో వాళ్ళకు పెళ్ళి చేయడం. అమె మాటల్లో చెప్పాలంటే స్త్రీల ఉద్ధరణ కోసం తాను జన్మించానని అంటూ వుంటుంది. ఆ ఊళ్ళో స్త్రీలకు సంబంధించిన ప్రతీ సంఘానికీ విధిగా ఆమే అధ్యక్షురాలు అవ్వాల్సిందే. లేకపోతే కానేస్తుంది.

అప్పుడప్పుడు ఎవరైనా "మరి మీ అబ్బాయికి కూడా ఎవరైనా అనాథ అమ్మాయిని పెళ్ళి చేసి మీ ఆశయాలు నిజం చేయండి" అంటే వాళ్ళని నవ్వుతూ కోపం మిళితం చేసి చూస్తూ "ఏమండీ మన చేతుల్లో ఏముంది. ఈ రోజుల్లో అబ్బాయిలు తెలివి మీరిపోయారు. తల్లి తండ్రి మాట విన్నే రోజులు పోయాయి. వయసులోకి రాగానే వాళ్ళ ఆశయాలు, ఆలోచనలు అనేవి పరిధి గీసేసుకుంటున్నారు. ఒక వేళ నేను అలాగే చేస్తానని మీకు వాగ్దానం చేశాను అనుకోండి.. మావాడు నా మాట వినకపోతే" అంటూ యుక్తిగా తప్పించేసుకుంటుంది.

"వెధవ ఎంత చెప్పినా తనను ఎక్కువగా చూపించకుండా వీడియోలు, మిషన్లు, అనాథ ముండలను చూపిస్తున్నాడు. వాళ్ళు అందంగా వున్నారు. అందుకని అలా చచ్చాడు వెధవ" అనుకుంటూ విసుక్కుంటుంది.

ఆమె పేరు పరిమళ.

ఆ ఊళ్ళో బిజినెస్ మాగ్నెట్‌గారి భార్య. ఆయన పెత్తనం ఆ ఇంట్లో లేదు కాబట్టి ఆయన ఆ ఇంట్లో డబ్బు సంపాదించే యంత్రం కాబట్టి ఆయన కోసం కాగితాలు పాడు చేయనవసరం లేదు.

"ఏమండీ–" వేటగాడు తరుముకొచ్చిన లేడిలాగా ఒక అమ్మాయి డైరెక్టుగా హాలులోకి వచ్చేసింది.

అమ్మాయి చాలా అందంగా వుంది. బాపు బొమ్మలాగా ఎక్కడ వుండాల్సిన అవయవాలు ఆయా కొలతల్లో వున్నాయి. ఎర్రగా వుంది. బారెడు జడ. చాలా ఆకర్షణీయంగా వుంది. పాపం ఎవరు మోసం చేశారో లేక రేప్ చేశారో.

"ఎవరు నువ్వు"

"పరిమళగారు మీరేనా అమ్మా"

"అవును నేనే" అంతే ఆ అమ్మాయి ఆమె కాళ్ళు పట్టుకుని పడిపోయింది కాళ్ళమీద.

"లే–లే–ఏమిటి నేనున్నానుగా చెప్పమ్మా"

"మీరు నాకు సహాయం చేస్తానంటేనే వదులుతాను"

"అలాగే"

"కాదు మీ వ్యక్తిగత విషయమైనా సరే మాట తప్పకుండా సహాయం చేయాలి."

"అమ్మాయి ఈ పరిమళ సంగతి నీకు తెలియదు. ఎంత మంది స్త్రీలకు సహాయం చేశానో – నీకు న్యాయం చేస్తాను లే'

"ఆ అమ్మాయి లేచింది. ముఖం శుభ్రంగా తుడుచుకుంది. అయినా కళ్ళల్లో నీళ్ళు ఉబికి రావడానికి సిద్ధంగా వున్నాయి.

"చెప్పు అసలు సంగతి ఏమిటి?"

"నేను – నేను" అంటూ తడబడుతుంది. కొంప మునిగింది. ఆడపిల్ల నేను–నేను– అంటూ తడబడిందంటే ఫలానా వ్యక్తిని ప్రేమించాననైనా చెప్పాలి లేదా నాకు నెల తప్పిందననైనా చెప్పాలి. కొంపదీసి వాడేమైనా దాన్ని ఉద్ధరించ లేదు కదా.

"చెప్పమ్మా'

"నా పేరు జ్యోతి. మీ అబ్బాయి సతీష్‌గారు నన్ను ప్రేమించారండి. నా సర్వస్వం ఆయనకు అర్పించానండి"

ఇందులో కొత్తేముంది. ఈ ఊళ్ళో వున్న అందమైన ఆడపిల్లలందరూ వాడిని ప్రేమించడం, సర్వస్వం అర్పించడం తప్పని సరిగా చెయ్యాల్సిందే. ఒకవేళ ఒప్పుకోకుపోతే బలవంతంగానైనా సరే వాడి కన్ను పడితే ఆ అమ్మాయి పని సఫా.

"మా వాడు మంచి వాడు కాదమ్మా. వాడి వలలో ఎందుకు పడ్డావు. ఈ ఊళ్ళో వాడి చేతిలో పడని అమ్మాయి లేదు. అది సరే నీ వివరాలు చెప్పు"

"మాది ఎగువ తరగతి, మధ్య తరగతి కాని కుటుంబం. మా నాన్నగారికి ఇద్దరమే. నేనూ, మా అన్నయ్య. నా కోసం మా నాన్నగారు రెండు లక్షలు బ్యాంక్‌లో డిపాజిట్ చేశారు. ఈ పాటికి మూడు లక్షలై వుంటుంది. మా నాన్నగారిచేత ఆ మూడు లక్షలూ, ఇంట్లో ఒక వాటా ఇప్పిస్తాను. నన్ను అన్యాయం చెయ్యకండి. నేను నెల తప్పాను"

ఉరిశిక్ష వేసిన ఖైదీకి ఏదైనా చెప్తక్కో దానికి అవకాశం ఇస్తారు. అంతే కాని ఉరిశిక్ష రద్దు చెయ్యమని చెప్తే మాత్రం వినరు. ఈ అమ్మాయి ఉరికంబం మీద వుంది.

"అలాగా" అంటూ ఆ అమ్మాయిని నఖశిఖ పర్యంతం చూసి "ఒక పని చెయ్యమ్మా– నువ్వు న

న్యూజెర్సీ తెలుగు కళా సమితి, రాజాలక్ష్మీ ఫౌండెషన్,
ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక సంయుక్తంగా నిర్వహించిన
97 కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైక కథ




దగ్గరకు వచ్చి ఈ విషయం చెప్తే వట్లు తెలిస్తే మా వాడు మంచాడు కాదు. అందుకని మా ఇంట్లో నిన్ను రహస్యంగా దాస్తాను. సాధ్యమైనంత త్వరగా అంటే పది రోజుల్లోపుగా ముహూర్తాలు పెట్టించి నీకూ, వాడికీ ముడిపెట్టేస్తాను. హాయిగా కాపురం చేసుకోండి.

మళ్ళీ ఆ అమ్మాయి ఆమె కాళ్ళ మీద పడి ఏడ్వసాగింది.

"డర్టీ బిచ్–ఈ మధ్య తరగతి వాళ్ళకి తెలిసింది ఇది ఒక్కటే. ఏడ్వటం. మోస్ట్ ఎలర్జిక్ హేబిట్.

ఏడిస్తే ఏదైనా సాధించవచ్చుననుకుంటారు

"కాశిం" అని పిలిచింది.

ఒక వస్తాదులాంటి వ్యక్తి వచ్చాడు.

"చూడు. మేడ మీద అబ్బాయి గది, ప్రక్క గదిలో ఈ అమ్మాయిని పెట్టు. ఏ మాత్రం అబ్బాయిగారికి ఈ సంగతి తెలియకూడదు. అన్నీ ఆ గదిలోనే. అమ్మాయికి సప్లై చెయ్యాలి. తెలిసిందా. ఆ అమ్మాయి బయటకు వెళ్తానన్నా వెళ్ళనీయ్యకు. వాకు తెలియనియ్యకుండా తెలిసిందా?"

"అమ్మా – చిత్తం" అన్నాడతను.

జ్యోతి అలాంటి రాజభవనం లాంటి పోష్ బంగ్లాలో తన కాబోయే భర్తతో అనుభవించబోయే సౌఖ్యాలు ఊహించుకుంటూ వస్తాదులాంటి అటెండర్ వెనకాలే మెట్లు ఎక్కుతుంది.

మూడు లక్షల కేష్ ఇంట్లో ఒక వాటా అంతా కలిస్తే ఐదు లక్షలు. ట్రాష్ మొన్న జర్మనీ వెళ్ళి టాయ్ కొనుక్కొచ్చినట్లు కారు వచ్చిందని పద్దెనిమిది లక్షలు పెట్టి కారు కొనుక్కొచ్చుకున్నాడు. వాడికి నెలకు పాకెట్ మనీ ఆరు లక్షలు ఇస్తాను. బోడి ఐదు లక్షలు ఇస్తుందట. కన్నూ మిన్నూ గానక డబ్బున్న కుర్రాళ్ళు కనిపిస్తే లైనెయ్యడం. తరువాత గుడ్డ విప్పేసి మీదపడి పోవడం. కడుపు తెచ్చుకోవడం. ఆ తరువాత కాళ్ళ మీదపడి పోవడం. ఒప్పుకోకపోతే న్యాయం కోసం నిరాహార దీక్షలు. అయినా ఈ రోగ్‌కి బుద్ధిలేదు. ఎంత మంది అమ్మాయిలతో నైనా తిరగరా బాబూ కాని జేబులు నిండా మూడ్స్ వుంచుకోమని కూడా చెప్తాను. బహుశ ఆ రోజు మర్చిపోయి వుంటాడు. కొంప మునిగింది.

అయినా ఫర్వాలేదు.

కొన్నాళ్ళు బజార్లమ్మట తిరగకుండా ఇంట్లో పడి వుంటాడు. మందు తాగి దీనితో కాలక్షేపం చేస్తాడు. ఈ లోగా ఆ కాస్త పని ముగించేస్తే

ఇలా సాగుతున్నాయి పరిమళ ఆలోచనలు.

ఆ రోజు ఉదయమే కాశిం వచ్చి అమ్మగారు పట్టుచీర కట్టుకోమన్నారని చీర జాకెట్ వగైరాలు ఇచ్చి వెళ్ళాడు.

అయితే

ఈ రోజు

సతీష్‌తో తనకు నిశ్చయం చేస్తారనుకుంటాను. గత కొన్ని రోజులుగా రాత్రిళ్ళు సతీష్‌తో స్వర్గం చవి చూస్తోంది. ఈ స్వర్గంలో ఇలా విహరిస్తానని తను కలలో కూడా ఊహించలేదు.

పరిమళగారు ఎంత మంచిది.

పెళ్ళి కాకుండానే తనను, సతీష్‌ను ఒకే గదిలో పడుకోనియ్యడం ఆమె విశాల హృదయానికి ప్రతీక.

నిజమైన సంఘ సేవిక ఈమె.

ఇలా పోతున్నాయి జ్యోతి ఆలోచనలు.

తలుపు చప్పుడైంది.

"అమ్మగారు రమ్మంటున్నారమ్మా"

కాశిం వచ్చాడు.

పట్టుచీర కొత్తది కావడంతో జాగ్రత్తగా మెట్లు దిగి వెళ్ళింది. క్రింద పరిమళ ఒక్కరే వున్నారు. సతీష్ ఎక్కడ!

"నమస్కారం అండీ"

"జ్యోతీ కూర్చో రా – ఎలా వున్నావు సుఖంగా వున్నావా"

"ఆ హాయిగా వున్నాను. మీ సహృదయానికి నా జోహార్లు. పుస్తకాల్లో

చదివాను. కాని ఇలాంటి స్త్రీ మూర్తిని చూడడం ఇదే మొదటిసారి.

అప్పడే ఏమయింది. ముందుంది నా మంచితనం అనుకుంటుంది పరిమళ.

"అమ్మాయ్ జ్యోతీ"

జీవితం వుంది చూశావూ – ఒక బండరాయి అనుకో. జాగ్రత్తగా మల చుకుంటే శిల్పి చేతిలో అది ఒక అందమైన శిల్పం అవుతుంది. శిల్పంగా మలచుకునే దశలో శిల్పి ఏ మాత్రం తప్పగా దెబ్బ వేశాడనుకో అది ముక్కలై ఎందుకూ పనికి రాకుండా పోతుంది.

అలాగే

స్త్రీ జీవితం

వయసు వచ్చినప్పటి నుండీ మన ఆడవాళ్ళకు ఎప్పడు రంగు రంగుల కలలే కనడం అలవాటు. బ్లాక్ అండ్ వైట్ జోలికి వెళ్ళం. కాని అసలు వున్నదంతా నలుపు తెలుపులోనే వుంది. నలుపు కష్టాలు, తెలుపు సుఖాలు. మధుర స్మృతులు. అమ్మాయిలలో రంగు రంగుల కలలు కన డానికి డబ్బున్న వాళ్ళకే అర్హత వుంది. డబ్బులేని వాళ్ళు నలుపు తెలుపు కలలే కనాలి తప్పని సరిగా. ఒక వేళ ఇవి తారుమారు అయితే అన్నీ కష్టాలే.

ఏవీ సజావుగా జరుగదు.

ఆశయాలు చెప్పకోవడానికి బావుంటాయి.

ఆచరణలో చాలా చేదుగా, చిరాకుగా, ఎలర్జిక్‌గా వుంటాయి

మూడు రోజుల క్రితం సతీష్‌కి మద్రాస్‌లో ఒక బిజినెస్ మాగ్నెట్ గారి అమ్మాయితో భారీ కట్నంతో పెళ్ళి అయింది. వాళ్ళిద్దరూ హనీమూన్‌కి పారిస్ వెళ్ళారు రాత్రి. సతీష్ నా దగ్గరకు వారం రోజుల నుండి రావడం లేదు కదూ వంట్లో బాగా లేదని చెప్పాడు కదూ నేనే అలా చెప్పమన్నాను.

ఇకపోతే–

నీ భవిష్యత్ కార్యక్రమం నేను చెప్తాను.

నీకు కావలసినంత డబ్బు ఇస్తాను

వెళ్ళిపో – లేదా నీ అభిప్రాయం చెప్ప.

జ్యోతికి ఇంకా చెప్పడానికేముంది? అప్పటికే ఆమె విన్న విషయాలకు నిర్ఘాంతపోయి కళ్ళమ్మట నీళ్ళురాక పది

స్వేదం కోసం

సల్మాన్ ఖాన్ ఆడపిల్లలు గుండెలు రెట్టింపు వేగంతో కొట్టుకుంటాయన్న విషయం తెలిసిందే కానీ అతని చెమటను ఒక బాటిల్లో తీసిపెట్టుకుంటామని గొడవ చేసేంత క్రేజీ ఫాన్లు సల్మాన్ కు వున్నారు. ఇటీవల విదేశాలలో ఒక స్టేజిషోల పాల్గొన్న సల్మాన్ స్వేదాన్ని ఒక సీసాలో పట్టుకుని గుర్తుగా వుంచుకునేందుకు అనుమతి నిమ్మని ఒక పిల్ల నిర్వాహకులతో తెగ పేచీ పెట్టుకుందట.



హేమ రోజులు తనను అనుభవించిన సతీష్ మంచితనంలా కనిపించిన దురాలోచన, తనను సంఘంలో అల్లరి చెయ్యనియ్యకుండా తెలివిగా తనను దగా చేసిన పరిమళ సంఘ సేవా పరాయణత ముసుగులో కుట్ర.

వాటి పర్యవసానంగా తను బలి అయి పోయింది. కులట అయిపోయింది. తన జీవితం అయిపోయింది.

ఇప్పడు తను ఇంటికి వెళ్ళి మాత్రం చేసేదేముంది.

జీవితపు అద్దం. ముక్కలయ్యాక అతికినా ప్రతిబింబంగా అస్తవ్యస్తంగా వుంటుంది.

"పరిమళగారూ. మీరు నగరంలో ప్రముఖ సంఘ సేవిక అనీ, నాకు న్యాయం చేస్తారనీ వచ్చాను. కాని మేక వన్నె పులిలాగా నన్ను, నా జీవితాన్ని నాశనం చేస్తారని అనుకోలేదు"

"అమ్మాయ్ జ్యోతీ – ప్రతీ అమ్మాయి ఒక డబ్బున్న వాడిని వలలో వేసుకోవడం, వాటితో కులకడం, తరువాత ఎలాగైనా పరే చేసుకోక ఛస్తారా ఏమిటి, ఒకవేళ చేసుకోకపోతే ఆందోళన లేవదీయడం, బలవంతం చేయడం ఇదాంతా నాకు తెలుసును. మా పిచ్చి వెధవ కూడా నిన్ను చూసి జాలి పడ్డాడు. పోనీలే జాలిగా వుంది. ఇక్కడ వున్నన్నాళ్ళు రాత్రిళ్ళు హాయిగా ఎంజాయ్ చెయ్యి రోజు కింత అని పడేస్తానని చెప్తాను. పెళ్ళి అంటావా అది ఒక రంగుల కల. నీకు ఆ అర్హత లేదని చెప్తాను కదా. నీకు ఎంత డబ్బు కావాలో చెప్ప.

"నాకు డబ్బు అక్కర లేదండి. మీ అబ్బాయి విదేశాల నుండి తిరిగొచ్చాక అతన్ని ఎలా పెళ్ళి చేసుకోవాలో, అతన్ని సుఖంగా ఎలా వుండనియ్యకూడదో నాకు బాగా తెలుసు.

పరిమళగారూ. మీకు డబ్బు, తెలివి తేటలూ సమానంగా ఇచ్చాడు భగవంతుడు. కాని మాకు డబ్బు ఇవ్వకుండా తెలివి తేటలు ఫుల్‌గా ఇచ్చాడు. అయ్ ఎల్ పే యువర్ యండ్. యువర్ సన్స్ యండ్

నేనేమైపోయినా ఫర్వాలేదు

జ్యోతి ఉద్రేకంతో ఊగిపోతూంది.

"అలాగా – కాశిం – ఇలారా'

కాశిం చాలా రౌద్రంగా చేతిలో దుడ్డు కర్రతో వచ్చాడు.

"కాశిం నీతో ఇప్పడు పని పడింది. ఊరి చివర కోటమ్మ కంపెనీ వుందని చెప్పావు కదా. దీన్ని అక్కడ అప్ప చెప్పేయ్. డబ్బేమైనా ఇస్తే తీసుకో. ఈలోగా ఔట్‌హౌస్‌లో నీ మోజు తీర్చుకో"

అంటూ నవ్వుతూంది పరిమళ.

"దుర్మార్గురాలా. స్త్రీకి స్త్రీయే శత్రువు అంటే ఏమిటో నిరూపించావు. అయితే నేను మాత్రం నీ అంతు చూస్తాను.

"ఏమిటి చూసేది. నువ్వు ఆలోగా నాశనం అయిపోయి, చింపిన విస్తరిలా అయిపోతావు. వెలయాలిలా తయారవుతావు"

"పరిమళగారు ఉరిశిక్ష వేసే ఖైదీకైనా, ఉరికంబం ఎక్కించే ముందు చివరి కోరిక వుంటుంది. కదా అలాగా నాకు ఒక కోరిక వుంది. తీర్చరూ"

"అలాగే"

"మస్తాన్ బయటకు వెళ్ళు. అమ్మగారు నేను మాట్లాడుకోవాలి" అంది జ్యోతి.

పరిమళ కూడా మస్తాన్‌ని సైగ చేసింది

మస్తాన్ వెళ్ళిపోయాడు.

అంతే

క్షణంలో తనకు దగ్గరగా వున్న బల్లెం పట్టుకుని ఉన్న సైనికుని కంచు బొమ్మలో బల్లెం బయటకు లాగి ఒకటి, రెండు, మూడు, అలా ఎన్నో సార్లు పరిమళను పొడిచింది.

"మస్తాన్" అని పొలికేక పెట్టిందామె.

అతను వచ్చేటప్పటికి అంతా అయిపోయింది. రక్తపు మడుగులో పరిమళ.

ఆ రక్తం నుదుట దిద్దుకుని జ్యోతి చేతిలో రక్తసిక్తమైన బల్లెంతో బయటకు వెళ్తుంది.

ఆమెను ఆపడానికి వస్తాదు మస్తాన్‌కి ధైర్యం చాల్లేదు.



మన హీరో జాకీష్రాఫ్ ఎవరికైనా దానం ఇచ్చే విషయాలలో ఉదార స్వభావమని పేరు. అతని ఇంట్లో పనిచేసే ఒక మహిళ ఇంట్లో ఫాన్లు, బకెట్లు లాంటి ప్రాథమికావసరాలు కూడా తీరకుండా మనుష్యులు తెగ ఇబ్బంది పడుతుంటే ఆమెకు తెలీకుండా ఆమె ఇంట్లో అన్ని అవసరాలు తీర్చే ఏర్పాటు చేశాడుట. ఎప్పటికో తన ఊరు వెళ్ళిన ఆమెకు తన యజమాని చేసిన సహాయం చేసి వేనోళ్ళ పొగిడిందట.